## హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని

# సెంటర్ సెన్సేషన్

చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరై పోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

## కన్నెగులాబి

**టి.పి.కులశేఖర్**

జీతం అందుకొని ఆఫీసు అవగానే ఫస్ట్‌షో సినిమా చూసి ఇంటికి వెళ్ళడం నాకున్న అలవాట్లలో ఒకటి.

మొదటి తారీకు వచ్చింది. జీతం తీసుకున్నాను. ఆఫీసులో పని పూర్తయింది. మనీ పర్స్‌లో జీతం డబ్బులు పెట్టి... జాగ్రత్తగా వెనక జేబులో పెట్టేను. ఉందో... లేదో అని తడిమి చూసుకున్నాను. పర్సుంది— హాయిగా ఊపిరి పీల్చుకున్నాను.

ఆఫీసునుండి బయటకు వచ్చేను.

"ఆటో" పిలిచేను.

వెళ్ళిపోతున్న ఆటో వెనక్కి వచ్చి ఆగింది.

"ఎక్కడికి సార్?" అడిగాడు ఆటో డ్రైవర్.

"జగదాంబకి— ఎంతిమ్మంటావ్?"

"మీటర్ చార్జివ్వండి సార్"

"అలాగే" అని ఆటో ఎక్కి కూర్చున్నాను. ఆటో కదిలింది.

జీతం అందుకున్న మొదటిరోజు ఇంచుమించు ప్రతివాడూ నాలాగే ఆటోలో వెళ్తుంటాడెక్కడికైనా.

ఆటో జగదాంబ దగ్గర ఆగింది

ఆటో అతను మీటర్ చూసి "నాల్గు రూపాయలు" అన్నాడు.

అయిదు రూపాయలు అతని చేతిలో పెట్టి... ఉంచుకో అన్చెప్పి దిగి సినిమా థియేటర్ దగ్గరికి నడిచేను—

చిరంజీవి సినిమా అంటే జనం విపరీతంగా ఉంటారు. టికెట్ దొరుకుతుందో లేదో ఆలోచిస్తూ నడుస్తున్నాను.

టిక్కెట్లిచ్చేచోట జనాల తొక్కిడి చెప్పతరం కాదు— బలం వుంటేనే బతుకు అన్న పెద్దల మాటకు రుజువుగా అక్కడ ఒక పెద్ద ప్రదర్శన ఏర్పాటుచేసినట్లుంది. తుఫానులకు భయపడకుండా, తిమింగలాలకు బెదరకుండా సముద్రంలోకి దూకితేగాని ఆణిముత్యాలు దొరకవు— మరి నాకు టిక్కెట్టు ఎలా దొరుకుతుంది—? ఆలోచిస్తున్నాను.

"హల్లో" అంది ఎవరో ఒకామె దగ్గరగా వచ్చి.

"హల్లో" అన్నాన్నేను. కాని మునుపెన్నడూ చూడలేదామెను.

పరిచయంకూడా అస్సల్లేదు.

గులాబీరంగు చీర కట్టుకుంది.

ప్రబంధనాయికలా వుంది— మళ్ళామళ్ళా చూడాలనిపించేటట్టు.

"సినిమాకొచ్చారాండీ?" అడిగిందామె.

"అవును" అన్నాను. నవ్వొచ్చిందామె మాటకి

"టిక్కెట్టు దొరికిందా?"

"లేదు"

"నాదగ్గర ఒకటి ఎక్స్ట్రా ఉంది

ఎగిరి గంతేయాలనిపించింది ఆమె అలా చెప్పేసరికి.

"థాంక్స్, నాక్కావాలి" పర్సు తీసి ఇరవై రూపాయల నోటు ఆమె చేతికిచ్చాను.

"ఫర్వాలేదు— ఉంచండి. తర్వాత ఇద్దురుగాని" అందామె.

"కాదు తీసుకోండి" అన్నాను

"చేంజ్ లేదండి... అయినా ప్రక్కనే వుంటారుకదా ఇంటర్వెల్‌కి ఇద్దురుగానిలెండి" అందామె.

అంతవరకూ— నేనూహించలేదు. ఆమె ప్రక్కసీటని చెప్పగానే చాలా సంతోషమనిపించింది. పరిచయం లేని ఆమె వచ్చి టిక్కెట్ ఇస్తే... ఆమె పక్కని కూర్చుని సినిమా చూడడం. తలుచుకుంటేనే చాలా థ్రిల్ అనిపించింది.

గేట్‌మేన్‌కి రెండు టిక్కెట్లిచ్చి థియేటర్‌లోకి వెళ్ళాం

సీట్సు వెతుక్కుని కూర్చోవడానికి ఇంచుమించు ఐదు నిమిషాలు పట్టింది.

ప్రక్కప్రక్కనే కూర్చున్నాం.


తెరమీద 'సుస్వాగతం' స్లయిడ్ వేసేరు.

లైట్లన్నీ ఆర్పేసారు. సినిమా మొదలయ్యింది.

ఆమెవైపు చూద్దామన్నా— చిరంజీవిమీదవుండే అభిమానంవల్ల తెరమీంచి దృష్టి మరల్చలేకపోయేను.

ఏదో కాలికి మెత్తగా తగిలినట్లనిపించింది— వంగి చూశాను-- ఆమె తన కాలు వెనక్కి తీసుకుంటోంది— సినిమావైపు దృష్టి మరల్చేను.

"ఏంటి సినిమా సీరియస్‌గా చూసేస్తున్నారు?" నా మొహంవై



**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు ·**

పు చూస్తూ అడిగిందామె.

"అందుకే కదా. ఇక్కడకొచ్చింది—"

"కాని, నేను మీకు టిక్కెట్టివ్వింది... అందుక్కాదుగా..."

"మరెందుకు—?"

"ఇందుకు" అని ఆమె నా చెయ్యిని తన చేతిలోకి తీసుకొని నెమ్మదిగా నొక్కింది.

చలించిపోయాను. పరిచయం లేని ఒకామె పిల్చి టిక్కెట్టిచ్చి— ఇలా ప్రవర్తిస్తుంటే— సినిమా చూస్తూ—

చేతులు ముడుచుకొని కూర్చోవాలనిపించలేదు.

సినిమా ఇంకోసారి చూడచ్చనుకున్నాను.

ఆమె చేతిని తీసి ముద్దుపెట్టుకున్నాను. ఆమె. నా భుజంమీదికి వాలింది.

ఆమె నడుంమీద చెయ్యివేసేను.

చెయ్యితీసి— "నాకక్కడ కితకితలు" అంది.

ఆమె బుగ్గమీద ముద్దుపెట్టుకున్నాను. నా ఛాతీ నిమిరిందామె.

నా పెదవులను ఆమె పెదవులకు తాకించాను.

అందరూ సినిమాలో మునిగిపోయేరు. మమ్మల్నెవరూ పట్టించుకోవడం లేదు. చిరంజీవికున్న ఇమేజ్ నాకు ఈ విధంగా ఉపయోగపడేసరికి— నిజంగా ఆ క్షణంలో చిరంజీవికి కృతజ్ఞతలు చెప్పేను.

'విశ్రాంతి' అని తెరమీద చూపించడం, నేను, ఆమె దూరంగా జరగడం, లైట్లు వెలగడం ఒకేసారి జరిగాయి.

ఇంటర్‌వెల్‌కిద్దరం బయటకొచ్చేం—

"ఏం తీసుకుంటారు?" అడిగేను.

"మీరేం తీసుకుంటారు? నాకూ అదే తీస్కోండి"

"నాకు ఫ్రూట్ బీర్ అంటే ఇష్టం— బావుంటుంది"

"నాకూ ఇష్టమే!"

రెండు ఫ్రూట్ బీర్ తీసుకున్నాను. పర్స్‌లోంచి యాభైరూపాయలు తీసి ఇచ్చేను. మిగిలిన డబ్బులిచ్చేడు. ఇరవై రూపాయలు బయటనుంచి మిగిలినవి పర్స్‌లో పెట్టేసాను.

"టిక్కెట్టు డబ్బులు తీసుకోండి" అని ఇరవై రూపాయలు ఆమె చేతిలో పెట్టేను. ముందు తీసుకోలేదు. కానీ ఆ తర్వాత బలవంతంమీద తీసుకుంది.

గబగబా నేను డ్రింక్ తాగేసాను.

ఆమె నెమ్మదిగా స్ట్రాతో పీలుస్తోంది.

అప్పుడు ఆమెవైపు చూసాను పూర్తిగా— చీర, జాకెట్టు, పెదవులకు లిప్‌స్టిక్— అన్నీ గులాబీరంగే - ఆమె జడలో కూడా గులాబీపువ్వే పెట్టుకుంది.

ఆమె ఒంటికి ఆ రంగు చాలాబావుంది. అప్సరసలా వుంది.

ఆమె డ్రింక్ తాగడం పూర్తిచేసి— "వెళ్దామా" అంది.

"పదండి" అంటూ హాల్లోకి వెళ్ళేను ఆమెతోపాటు.

ఎడ్వర్టయిజ్‌మెంట్స్ పూర్తయిపోయాయి.

మళ్ళీ సినిమా మొదలైంది.

మా ఇద్దరిమధ్య దూరం తగ్గింది.

లైట్లార్పేశారు.

ఇద్దరం దగ్గరయ్యాం— ఆమె నా చేతిని తీసి తనొళ్లో పెట్టుకుంది.

ఆమె పెదవిని చిన్నగా కొరికాను.





“అబ్బా!” అని తియ్యగా మూలిగింది.

“ఏంటి మరీ ఇంత విలివి?” అని నడుంమీద వెయ్యివేసి గోళ్ళతో గీకింది.

“ఒద్దు— కితకితలు పెడ్తున్నాయి” అన్నాను.

ఆమె మళ్ళీమళ్ళీ అలాగే చేస్తోంది.

నేను ఆమె మీదకు వంగి ఆమె వక్షంమీద ముద్దు పెట్టుకున్నాను.

ఆమె నా నడుంమీద చెయ్యివేసి గట్టిగా నొక్కింది.

“ఏయ్! చెప్పేనా కితకితలున్నాయని”

ఆమె చెయ్యి తీసేసింది.

“నేను టాయిలెట్ కెళ్ళొస్తాను” చెప్పిందామె.

“వేగంగా వస్తారుగా”,

“రెండు నిమిషాలు”

పైట దగ్గరగా కప్పుకొని ఆమె వెళ్ళింది.

సినిమా చూస్తున్నాను. ఆమె వచ్చి కూర్చుంది. నేను ఆమెమీద చెయ్యి వేసాను.

“సినిమా చూద్దాం” అంది.

“సరే” అన్నాను.

పదినిముషాలు సినిమా చూసామిద్దరం— ‘శుభం’ అని తెర దించేసారు.

ఆమె గురించి అడుగుదామనుకున్నాను. కానీ—

“వస్తాను” అని ఆమె లేచి వెళ్ళిపోయింది.

నేనుకూడా లేచి బయటకొచ్చేసాను. జనం చాలా సంతోషంగా వున్నారు. ‘సినిమా బావుంది’ అంటున్నారు. చిరంజీవి డాన్స్ బాగా వేసేడంటున్నారు. సినిమా పూర్తిగా చూడని నాకు— సినిమా మీద ఎలాంటి అభిప్రాయం కల్గలేదు.

కానీ, ఆ గులాబీరంగు చీర అమ్మాయి చాలా బావుంది— ఆమెతో కల్సి సినిమా చూడటం…? గొప్ప థ్రిల్.

బయటకొచ్చి ఆటోకోసం చూసేను—

ఆటోలేవీ కనపడలేదు, బస్‌స్టాప్‌లో నిల్చున్నాను.

పర్స్ జాగ్రత్తగా వుందో లేదోనని బాక్‌పాకెట్ తడిమేను—

పిడుగుపడ్డటనిపించింది—

కాళ్ళుచేతులు వణికేయి—

బాక్‌పాకెట్‌లో పర్సు లేదు. ఎప్పుడు పోయింది? ఇంటర్‌వెల్‌కి ఉంది కదా? మొత్తం పాకెట్స్ అన్నీ వెతికేను— లేదు.

థియేటర్‌లోకి పరిగెత్తేను—

“ఏంటి” అన్నాడు గేట్‌మేన్.

“పర్స్‌పోయింది” అన్నాను.

“లోపలికి వెళ్ళి వెతకండి” అన్నాడు.

థియేటర్‌లోకి వెళ్ళేను. నేకూర్చున్న ‘రో’ దగ్గరకెళ్ళి సీట్లో చూసాను. లేదు. సీట్ల క్రింద చెయ్యిపెట్టి చూసాను.

చేతికేదో మెత్తగా తగిలింది. ఆత్రుతగా బయటకు తీసాను.

‘గులాబీపువ్వు’. అది చూడగానే— గులాబీరంగు చీర అమ్మాయి గుర్తొచ్చింది. ఈ పువ్వు ఆ అమ్మాయిదే— తన సీటుకిందే దొరికింది.

ఆ అమ్మాయి చాలాసార్లు నా నడుంమీద చెయ్యివేయడం గుర్తుకొచ్చింది.

‘ఆమె నా పర్స్ తీసిందా?’

షాక్ కొట్టినట్టనిపించింది—

ఆమెకోసం బయటకొచ్చి వెతికేను— ఆమె కనిపించలేదు.

‘గులాబీ పువ్వు చూడటానికి చాలా అందంగా ఉంటుంది. కానీ దాని కొమ్మకున్న ముళ్లు గుచ్చుకుంటాయని అప్పుడనిపించింది.

-వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ ✱

ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు

స్వామినాథ